# రియాక్షన్




చివుకుల సీతారామ్ బాబు

**శే**షగిరి చాలా చిత్రమైన మనిషి !

తనకి సైకాలజీ తెలుసు ననుకుంటాడు. పైగా తనమీద తనకో నమ్మకం- వ్యక్తులను చూసీచూడటంతోనే వాళ్ళ అతంఃకరణలను పేరిజా వేయిగలనని. ఎదుటి వ్యక్తుల మానసిక స్థితి గతులను తనకున్న ప్రజ్ఞతో అంచనా వెయ్యటమే కాక, వక్తులను బట్టి, వాళ్ళలో తనకు గల అవసరమునుబట్టి ఒక్కమాట కూడా పొల్లు పోనీకుండా తను ప్రవర్తించ గలనని అతను అనుకుంటూ ఉంటాడు.

అతను మా ఆఫీసు మొత్తంమీద నన్నొక్కడినే నమ్ముతాడు. అతనికి నేను ఏ విధంగా అర్థము అయి ఆ నిశ్చయానికి వచ్చాడో చెప్పటం కష్టం. దాదాపు మా యిద్దరి మధ్య రహస్యాలు ఏవీ ఉండవు. తన లాంటి వ్యక్తి నమ్మకాన్ని నేను పొందగలిగి ఉండటము అనేది నిజంగా నా అదృష్టం అనే భావము అతని కళ్ళల్లో కన్పిస్తుంటుంది. నాకు అప్పుడప్పుడు. అలాంటి శేషగిరికి పెళ్ళయిపోయింది ఈ మధ్య !

అతని పెళ్ళికి నేనూ వెళ్ళాను. చాలా గొప్పగానే జరిగిందని చెప్పాలి పెళ్ళి మాత్రం. రాత్రి తొమ్మిది గంటలకు ముహూర్తం. ఆ మర్నాడు ఉదయం ఎవరూ లేకుండా చూసి నాకో విషయం చెప్పాడు శేషగిరి రహస్యంగా. అది విని నేను ఆశ్చర్యపోయాను. తర్వాత కొంచెం కోపం కూడా కల్గింది నాకయితే మాత్రం.

లేకపోతే ఏమిటది? పెళ్ళి జరిగి ఇంకా పన్నెండు గంటలు అయినా పూర్తి అవలేదు. తన సైకాలజీ ఉబలాటాన్ని భార్య మీద ప్రయోగించ బోతున్నాడు. వద్దన్నాను. మంచిది కాదన్నాను. "ఏది ఏమైనా అమె నీ భార్య!" అన్నాను. అన్నీ నింపాదిగా విని ఓ చిరునవ్వు నవ్వాడు శేషగిరి. "నీకు తెలి యదులే ఊరుకో!" అన్నాడు సాంతం విని. ఇక తర్వాత నేనేం మాట్లాడలేదు. ఎందు కంటే- నేను ఎంతగా చెప్పినా శేషగిరి విన డని, అది పట్టి కంఠశోష మాత్రమే అవు తుందనే విషయం నాకా క్షణంలో రూఢిగా తెలిసిపోయింది.

ఆ మధ్యాహ్నమే వచ్చేశాను నేను నసుల వత్తిడి వల్ల.

తర్వాత వారానికి రాబోయు వచ్చాడు శేషగిరి ఆఫీసుకు. ముఖంలో ఏదో విజయగర్వం తొణికిసలాడుతుంది. ముఖం చూసే అను

కున్నాను—భార్యమీద తన సైకాలజీ ఏదో ప్రయోగించే ఉంటాడని, ఫలితం అతనికి సంతృప్తి కలిగించేలా ఉందని.

సాయంత్రం అయింది.

మెల్లిగా నడుస్తూ ఇంటిదారి పట్టాము ఇద్దరమూ.

"పాతికేళ్ళు దాటుతున్నా కూడా తోడుగా పెరిగిన వాళ్ళకే మనం అర్థం కానప్పుడు ఏదో అయిదు, పదినిమిషాల పెళ్ళిచూపుల్లోనే తనేదో వాళ్ళకి అర్థం అయిపోయాననీ, వాళ్ళేదో తనకి తెలిసిపోయారని అనుకోవటం పూర్తిగా అవివేకం" అన్నాడు శేషగిరి తను చెప్పబోయేదానికి నాందిగా.

"అయితే ఏమంటావ్ ?" అన్నాను నేను.

అజీర్ణం
వల్ల మీరు
భయపడుతున్నారా?
హ్యూలెట్స్
మిక్స్చర్
తీసుకొని -
తిరిగి తినడం
ప్రారంభించండి




సి.జె.హ్యూలెట్ & సన్
(ఇండియా) ప్రైవేట్
లిమిటెడ్
మద్రాసు 600 002,
కలకత్తా 700 001
SAA/CJH/1191

**WHEN NATURE FAILS**

H New Super eight మరింతఎత్తు,పొడుగు కాగలరు (2నుండి 8అం. వరకు పూర్తి) విరాంగాపొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. 1 Phail (20 I. A. B. S.) Rs 7.50 advance By M.O. 3 Phails(6 Tabs) Rs. 15/- money order by advance.

**SCIENCE HAS SOLVED THE P..OBLEMS**

STOP GREY HAIR చిన్నవారుగా అగుపించండి. మీరు చిన్నవారై నట్లే మీకు అనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా వేళ్లనుంచి నల్లబడేట్లు చేస్తుంది. ఒక బుడ్డి 1కి 8/- only. by M.O.Advance. 3 బుడ్లు Rs. 12/- by Moneyorder Advance. తల తెల్లగాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు. షరా: ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

(N. B.) V.P.P. Suspended.

M/S. VICTORIA COMMERCIAL COY,
A.M.W. (2-77) Flat Door No. 3883X,
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)

# రియాక్షన్

"నీకు తెలుసుగా మాది ప్రేమ వివాహం కాదు. కేవలం పెద్దలు కుదిర్చి చేసినది. తనకు తెలియని రహస్యాలు నాలో చాలా ఉంటాయని, అవి అయిదు నిమిషాల్లో లేదా ఒకటి రెండు గంటల్లోనే బయట పడవని ఒకవేళ బయటపడటం ఆరంభించినా కూడా సంవత్సరాలు గడిచాక కానీ అది సాధ్యంకాదని ఆమెకు తెలిసి ఉండాల్సింది" అన్నాడు.

నేను మౌనంగా వింటున్నాను.

శేషగిరి తత్వం నాకు బాగా తెలుసు. ప్రేమ మీద అతనికి నమ్మకం లేదు. వయస్సులో కలిగే వికారాలు అన్నింటిలోనూ అది కూడా ఒకటని అతడి నమ్మకం. దాని కోసం ఆరాటపడటం అది సఫలీకృతం కాక పోతే ఏ దేవదాసుగానో మారటం అనేవి బొత్తిగా అర్థంలేని విషయాలు అతని దృష్టిలో.

"మనిషికి మరో మనిషి మీద నమ్మకం ఉండాలి. ఒకరి స్వభావాలకు అనుగుణంగా మరొకరు నడుచుకోవాలి. అప్పుడే వైవాహిక జీవితం సుఖప్రదంగా ఉంటుంది. అంతే కాని వివాహం అయినతర్వాత, ఇక జీవితాంతం అతనితోనే కలిసి జీవించాలని తెలిసీ కూడా అనుమానాలతో కుళ్లిపోయి జీవితాన్ని దుర్భరం చేసుకోవటం బొత్తిగా ఫూలిష్" అన్నాడు శేషగిరి.

"ఇంతకూ అసలు ఏం జరిగింది?" విషయం ఏమిటో అర్థంకాక అడిగాను.

నవ్వాడు శేషగిరి.

"అదే చెప్పబోతున్నాను. అన్నట్టు నీకు అనసూయ తెలుసు కదూ? నీకు అప్పుడప్పుడు చెబుతుండే వాడిని ... మా మరదలు!" తల ఊపాను.

అనసూయ శేషగిరికన్నా రెండేళ్లు చిన్నది. ఇంకా పెళ్లికాలేదు. అనసూయ – శేషగిరి ప్రేమించుకుని పెళ్లాడాలి అనుకుంటే అడ్డు పెట్టేవాళ్లు కానీ, కాదనేవాళ్లు కానీ ఎవ్వరూ లేరు. తనకు ఆ ఆలోచన లేదనీ లేకపోతే ఏనాడో అనసూయ తన భార్య అయి ఉండేదని అన్నాడు శేషగిరి ఎప్పుడో ఒకసారి నాతో.

"ఆమెకూడా నా పెళ్లికి వచ్చింది. ఆమెతో ఓ పావుగంట ఎవరూ దగ్గర లేనిసమయంలో మాట్లాడానో లేదో అప్పుడే సుజాత కళ్లల్లో అనుమాన రేఖలు తొంగి చూశాయి. ఏదో బాధపడ్డట్టుగా కన్పించింది. అనసూయకూ, నాకూ మధ్య ఇంతకు ముందే ఏదో ఉన్నదని కాబోలు సుజాత భయం!" నవ్వుతూ చెప్పాడు శేషగిరి.

"అనసూయతో అలా మాట్లాడటం నీవు ఉద్దేశ్యపూర్వకంగానే చేసింది. అవునా? కాదా?" అడిగాను శేషగిరిని సూటిగా చూస్తూ.

"నిస్సందేహంగా అవును. అయితే కేవలం ఓ పావుగంట లేదా అరగంట ఒంటరిగా మాట్లాడినంత మాత్రాన అందులో అంత అనుమానపడాల్సినదిగానీ, బాధపడాల్సినదికానీ ఏముంది?" కనుబొమ్మలు ఎగరేస్తూ అన్నాడు శేషగిరి.

"నువ్వు ఆ పావుగంటా లేదా అరగంట అనసూయతో మామూలుగా మాట్లాడి ఉండవు. అంటే నా వుద్దేశ్యం నీభార్యకు అనుమానం కలిగేలా లేక కలిగించేలా మాట్లాడి ఉండాలి" అన్నాను.

"సరే అలానే అనుకో. కేవలం అలా మాట్లాడినంతమాత్రం చేతనే అంత అనుమానం కలిగి బాధపడుతున్నదంటే నామీద ఆమెకుగల నమ్మకం ఎంత బలంగా ఉందో తెలిసిపోవటంలేదూ?"

"నీమీద ఆమెకు నమ్మకం బలంగా ఎలా ఉంటుంది? అసలు ఎలా ఉంటుందను కున్నావు. అంతకితం వరకు మీరిద్దరూ ఒకరికొకరు ఏమీ కారు. ఒకరి వ్యక్తిగత రహస్యాలు ఒకరికి తెలియవు. అలాంటిస్థితిలో ఏ ఆడపిల్ల అయినా అలానే భావిస్తుంది" అన్నాను కొంత గట్టిగానే.

"జీవితాన్ని సీరియస్‌గా ఎప్పుడూ తీసుకో కూడదు. లోకంలో ఏ ఇద్దరి అభిరుచులు, అభిప్రాయాలు, అంతఃకరణలు పూర్తిగా ఒకటి అవవు. కాబట్టి మరో వ్యక్తి జీవితంలోకి మనం ప్రవేశించబోతున్నామంటే అర్థం – అప్పటివరకు సాగిన మన స్వేచ్ఛా జీవితాన్ని కొంత రాజీ ధోరణిలోకి తెస్తున్నాం అని. నీకు తెలీదు. ఇలాంటివాళ్లే రేపు నువ్వువచ్చి 'మీ ఆయన ఎవరితోనో తిరుగుతున్నాడు' అని చెబితే ఆ అవమానం భరించలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతుంటారు. తెలుసా?" అన్నాడు శేషగిరి.

అతను అలా అనటంలో తానూ ఆమె

మానసికస్థితిని అంచనా కట్టివేశానన్న ఆనందం తొంగిచూస్తుంది.

"శేషగిరీ! వ్యక్తులని అంచనావెయ్యగల సామర్థ్యం నీకు ఉండటంలో తప్పులేదు. కానీ వాళ్ళ మానసికస్థితిని 'చెస్' చెయ్యాలనుకోవటం చాలా ప్రమాదానికి దారితీస్తుంది. నువ్వు అది మానెయ్. నువ్వా స్థితిని అలాగే కొనసాగించావంటే అది చివరికి నీ జీవితంలోనే అశాంతిని ఏర్పరుస్తుంది" సలహా ఇస్తూ అన్నాను.

సమాధానం ఇవ్వలేదు శేషగిరి కొద్దిసేపటివరకు.

చివరికి—"అదికాదోయ్! ఇంతకుముందు మా జీవితాలు ఎలాఉన్నా ఈ రోజుకి మేము భార్యాభర్తలము. అంటే మా ఇద్దరి మధ్యా కొంత సర్దుబాటు, నమ్మిక ఉండటం ఎంతో అవసరం. అలాంటిది తన భర్త మరో అమ్మాయితో మాట్లాడినంత మాత్రాన నే అనుమానపడి, బాధపడి, జీవితాన్ని నరకం చేసుకోవాలా?' నేనేం మాట్లాడలేదు. తల వంచుకుని నడుస్తూ అతను చెబుతున్నది వింటున్నాను.

"ఉదాహరణకు తీసుకో. రేపు ఆమె కాపురానికి వచ్చినతర్వాత ఆమె లోగడే ఎవరినైనా ప్రేమించినదనే విషయం తెలిసినా నేనేమీ బాధపడను సరిగా ఆమె స్థితిని అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తాను. ఆమె ప్రేమించిన అతన్ని మరపించేలా ప్రవర్తించి ఆమె హృదయంలో చోటు సంపాదించుకోగలనన్న నమ్మకం నాకుంది" అన్నాడు శేషగిరి.

"అలాంటి ఉద్దేశ్యం, అలా ప్రవర్తించి నెగ్గుకురాగల మానసికస్థితి నీకుఉంటే ఉండవచ్చు. కానీ అందరికీ అలానే ఉంటాయనుకోవటం శుద్ధ అవివేకం" అన్నాను.

సమాధానం రాలేదు శేషగిరి నుంచీ చాలా సేపటివరకూ.

"నువ్వు చెప్పినదీ కొంతవరకు నిజమే!' అన్నాడు చివరికి.

అతను ఉండేఇల్లు దగ్గరవటంతో అతను ఆగిపోయాడు. శేషగిరి మాటలను మరోసారి తలుచుకుంటూ ముందుకు నడిచాను.

*  *  *

ఈమధ్యనే శేషగిరి భార్య కాపురానికి వచ్చింది.

అయితే తన భార్య తనతో సఖ్యతగా ఉండటంలేదని, అనుమానం ఏదో బాధపడుతున్నట్లుగా కన్పిస్తుందని చెప్పాడు శేషగిరి నాతో. నేను కొంత ఆలోచనలో పడ్డాను అదివిని. శేషగిరి అడిగినా కూడా అందుకు కారణం చెప్పక మాట తప్పిస్తున్నదని తెలియజేసాడు అతను. శేషగిరి సైకాలజీ ఉపయోగించటం తాలూకు ప్రభావం ఏదుగదా కారణం! అన్న అనుమానం కూడా ఏమూలో సోకకపోలేదు నాకు.

ఒకరోజు వచ్చాడు శేషగిరి.

అతని కోరిక మీదనే పార్కుకు వెళ్ళి కూర్చున్నాము. వెళ్ళి కూర్చున్నాకకాని అసలు విషయం చెప్పలేదు అతను.

"ఆమె అలా ఉండడానికి గల కారణం నిన్న తెలుసుకున్నానోయ్" అన్నాడు.

"ఏమిటట?" అన్నాను కుతూహలంగా.

"ఈ విషయంలో నా అనుమానం నిజమయింది కొంతవరకూ"

నేను అతనికేసే చూడసాగాను.

"మొదట్లో అలాగని అనుకున్నాకూడా, ఆలోచించిన మీదట అనసూయతో ఆనాటి నా ప్రవర్తన కారణంకాదు అనిపించింది. ఆమె అలా బాధపడుతుండటానికి. మొదట్లో మాటతప్పించినా చివరికి నత్తిగినేసి అడిగిన మీదట బయట పెట్టింది అసలు కారణం" చెప్పటం ఆపి ఒక్కసారి గట్టిగా గాలిపీల్చి


మీ కందరికీ మిలియన్‌జోక్సు అంటే నవ్వించి, నవ్వించే పత్రిక అని తెలుసు!

ఏప్రిల్ 1977 సంచికలో



మిలియన్ జోక్సు

పిల్లల వినోద కథల పత్రికగా

వినోద, విజ్ఞాన, వికాసయుక్తమైన కథలు, నవ్వించి నవ్వించే కార్టూన్సు, గిలిగింతలు పెట్టి నవ్వించే జోక్సు, రంగురంగుల బొమ్మలు, మల్టీకలర్ టైటిల్, ముచ్చటైన ముద్రణతో మిమ్ముల్నందర్నీ మురిపించుటకు తయారగుచున్నది.

ఏజన్సీ వివరములకు :

మేనేజరు : మిలియన్ జోక్సు,

వడపళని : : మద్రాసు-26.

ఏప్రిల్ సంచిక మార్చి 15వ తేదీకే విడుదల



ప్రజా చైతన్యానికి — ప్రగతికి — నిష్పక్షపాత వైఖరికి

ప్రతీక

సౌజన్య

ప్రజాహిత వారపత్రిక

సంపాదకవర్గం :

కాట్రగడ్డ రాజగోపాలరావు

కోదాటి నారాయణరావు

బుద్ధిరాజు రాజభూషణరావు

సుజన ధర్మమే సౌజన్యం

వివరములకు : మేనేజరు, సౌజన్య

ఫోన్ : 74988 27—21—70/1, కాశేశ్వరరావు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ—520002.

దేవి పిల్స్ REGD.
వాడండి ముఖ్యంగా అలస్యమైన,
క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన,
లేక ఆగిపోయినబహిష్టుకు
SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs. SEENU & Co. MADRAS-21

రాలిఫాన్లు
కొద్ది స్టాకు -
ఆఫ్ సీజను రేట్లపై గలదు.
త్వరపడండి !
మెయిన్ డీలరు
సోనోవిజన్
ఏలూరురోడ్డు, విజయవాడ-2.
Suvarna

మీకుపయోగించేపుస్తకాలు
■ దైవదర్శిని:- 59 మంది సిద్ధులు, బాధలవిముక్తికి దైవసాక్షాత్కారానికి చెప్పిన దైవరహస్యాలు... రూ. 10.
■ మానసికశక్తులు:- ఆకర్షణ, సమ్మోహన, కనికట్టు, దివ్యదృష్టి, మెస్మరిజం నేర్చుకొనే పద్ధతులు... రూ. 5.
■ మీస్వప్నఫలితాలు:- ఈ స్వప్నాలదిక్సూచితో స్వప్నఫలితాలు సులభంగా తెలుసుకోవచ్చు... రూ. 5.
■ చిట్కాలు:- సర్వానికి, సంపాదనకు, మీకావలసినవన్నీ సులభంగా చేసుకొనే పద్ధతులు... రూ. 5.
■ ఇనుసైద్యవిధానాలు:- ప్రతిరోగానికి డాక్టర్లు చెప్పిన ఇంగ్లీషు, ఆయుర్వేద, ప్రకృతి, మూలిక, హోమియో మందులు... రూ. 16.
■ జీవితరహస్యాలు:- దాంపత్యకామసూత్రాలు రూ. 5. ■ యువతి:- స్త్రీలకు కామసూత్రాలు రూ. 5.
■ సంతానము:- గర్భం రాకుండా 70 మార్గాలు రూ. 5. ■ రతిక్రీడలు:- వినోదశృంగారము... రూ. 5.
■ మంత్రశక్తి:- మంత్రాలమహిమ వాటిసాధన... రూ. 5. ■ అద్భుతహస్తరేఖలు:- నర్మి, నప్పినవాటికి... రూ. 5.
1 లేక 2 పుస్తకాలకు పోస్టేజి సుమారు రూ. 4 అదనం. ఏమూడైనా లేక అంతకుమించి ఒకేసారి కొంటే పోస్టు ఖర్చులుచితం - దేశసేవప్రచురణలు 8/3 ఆర్.టి. పంజాగుట్ట కోలనీ, హైదరాబాద్-4 కు వ్రాస్తే మీకావలసినవి వి.పి. పోస్టులో వచ్చును.

"వద్దు పార్వతీ వద్దు! మనపెళ్లి జరుగదు"
"జగన్నాథ దేవతా! అయితే ఈ లోకం నన్ను వంచించారు. అందర్నీ ఎదిరించయినా నిన్ను పెళ్లాడుతా"
దేవదాసు ప్రతికాపీ
ప్రతులకు నవయుగ బుక్ సెంటర్
ఏలూరురోడ్, విజయవాడ-2



స్కిండిస్
* క్యూర్ ఆయింట్మెంట్
• గజ్జి, తామర, తేమ, కర్పాణి, కాలినపుండ్లను, పాదములు మరియు వేళ్లమధ్యపొయ్యుటలను సమస్తచర్మరోగములను —
* పూర్తిగాపోగొట్టును...
• తయారుచేయువారు: శ్రీ విజయాశ్రమమ్, రేపల్లె (A.P.)
అన్నిమందుల షాపులలోను దొరకును.

## రియాక్షన్

మళ్ళీ మొదలు పెట్టాడు శేషగిరి.

"నేను ఆరోజు యధాలాపంగా అన్నదే నిజం అయింది. సుజాత ఇంతకు ముందే ఎవరినో ప్రేమించిందట. అయితే చిత్రమేమిటంటే ఆమె బాధపడేది అతనితో వివాహం జరగనందుకు కాదట. పైగా ఈ పెళ్లి తన ఇష్ట ప్రకారంగానే జరిగినప్పుడు ఇంక అతని గురించి ఆలోచించాల్సిన పని ఏమున్నది ? అని ఎదురు ప్రశ్నించింది"

నాకు ఆశ్చర్యంగానే ఉన్నది శేషగిరి మాటలు వింటుంటే.

"మరి ప్రేమించిన అతనినే ఎందుకని పెళ్ళాడలేదు" అడిగాను నేను.

"అతని తరపు పెద్దవాళ్ళు అంగీకరించకపోవటంతో ఆ పెళ్ళి జరగలేదుట. లోగడే ఒకర్ని ప్రేమించి ఉన్నవిషయం నాకు తెలియజేయలేక నన్ను మోసంచేస్తున్నానన్న ఉద్వేగంతో బాధపడుతున్నదిట ఇన్నాళ్ళ వరకు. చివరికి పట్టుడివేసి అడిగినమీదట చెప్పక తప్పదుట" చెబుతున్నాడు శేషగిరి.

నాకు వింత అనిపించింది శేషగిరి భార్య ప్రవర్తన. తలుచుకుంటే బాధపడటం అంటూ సంభవిస్తే, ప్రేమించిన వ్యక్తితో వివాహం జరగనందుకు బాధపడాలి కానీ - పెళ్ళాడిన వ్యక్తిని మోసం చేస్తున్నా అన్న భావంతో బాధపడతారా ? అలాంటివాళ్ళు కూడా ఉంటారా అనిపించింది నాకు అయితే మాత్రం

"మరి అదివిని నువ్వేమన్నావ్ ?" అన్నాను.

"అదేమీ నేను పట్టించుకోనని, జరిగినది మరచిపోయి హాయిగా నవ్వుతూ ఉండమని చెప్పాను. ఆమె నమ్మకం కోసం ఓ కథ కూడా చెప్పాల్సి వచ్చింది చివరికి" అన్నాడు నవ్వుతూ శేషగిరి

"కథా !" ఆశ్చర్యపోతూ అడిగాను.

నవ్వాడు శేషగిరి

"అవును అలాంటివాళ్లు ఉత్త ఓదార్పు మాటలతో ఊరుకోలేరు అసలు విషయాన్ని బయటపెట్టినా కూడా భర్త ఎక్కడ బాధపడతాడోనని మళ్ళీ బాధపడటం మొదలు పెడతారు. అసలు అదంతా ఓ ప్రత్యేకమైన తరహాలే. అలాంటి వాళకి మందేమిటంటే వాళ్ళల్లో నుండి - విధమయిన

ఉక్కిరిబిక్కిరి పోగొట్టేటందుకు ఓ కథ చెప్పాలి" నవ్వుతూ చెబుతున్నాడు శేషగిరి.

శేషగిరిని చూస్తుంటే నాకు చిత్రంగా ఉంది. భార్య లోగడ మరొకడిని ప్రేమించి వదని తెలిసీ నవ్వగలుగుతూ భార్యని సంతోష పెట్టే ప్రయత్నంలో ఉన్నాడంటే అతని విశాల హృదయానికి జోహార్లు చెప్పాల్సిందే

"మా అనసూయ లేదూ? అదీ నేనూ ఇంతకుముందే ప్రేమించుకున్నామని పరిస్థితులు కుదరక మా పెళ్లి జరగలేదనీ చెప్పాను. అంతమూ తం చేత నేను బాధపడుతున్నానా? కొన్ని పరిస్థితులలో జీవితంలో రాజీలు తప్పవు అని నొక్కిచెప్పాను. అది విని వింతగా చూసింది సుజాత" ముగించాడు శేషగిరి.

అప్పటికి బాగా చీకటి పడటంతో బయలు


## అజంతా ఎల్లోరాల అందాల లోకంలో...



## హరివిల్లు విరిసింది, కావ్యం కళ్ళు తెరచింది

అజంతా ఎల్లోరాల అద్భుత నేతగాళ్ళ దగ్గరకు-వెదురు మీద చిన్న ప్రార్థనతో,
వారి భావికోసం ప్రణాళికలతో, గుండెడు ఆశతో వెళ్లాం—ఒకనాడు వారు సృష్టించిన నేతం అందాలను తిరిగి
సృష్టించడానికి, వాటి అందాలను అందరితో పంచుకోవడానికి, వాటిని వేసుకొన్న వారి మనసులను,
వాటిని చూసిన వారి హృదయాలను ఆనందంతో నింపడానికీని.

దాంతో ఈనాడు మైమరపించే వస్త్రాలు సాధ్యపడ్డాయి...మీడియం, ఫైన్, సూపర్ ఫైన్ ధోవతులు,
మల్ మల్, చీరలు, షర్టింగులు, వాయిల్స్, దుప్పట్లు, సూటింగులు...టెక్స్‌కాం ఉత్పత్తి చేసే ప్రతి
వస్త్రంలో—మన పురాతన అందాల వైభవం తొంగిచూస్తుంది.

## వస్త్రాలలో కొత్త అందాలకు టెక్స్‌కాం

టెక్స్‌టైల్ కార్పొరేషన్ ఆఫ్ మరాఠ్వాడా లి. ఆఫీస్ బిల్డింగ్, జాల్నా రోడ్, ఔరంగాబాద్ (మహారాష్ట్ర)

# స్కోరెంత ?-11

22 రాష్ట్రాలలోను, 9 కేంద్ర పాలిత ప్రాంతాలలోను యిప్పుడు మొత్తం 32,01,41,573 మంది వోటర్లు వున్నారు. 1971 లో 27,40,94,413 మంది వున్నారు. రాష్ట్రాలవారీగా వోటర్ల వివరాలివి.

| | |
|---|---|
| ఆంధ్ర ప్రదేశ్ | 2,75,35,572 |
| అస్సాం | 71,78 805 |
| బీహార్ | 48,67.841 |
| గుజరాత్ | 1,41,10.096 |
| హర్యానా | 57,41,954 |
| హిమాచల్‌ప్రదేశ్ | 19,56,620 |
| జమ్ము కాశ్మీర్ | 24,70,580 |
| కర్నాటక | 1,68,49,487 |
| కేరళ | 1,14,12,612 |
| మధ్య ప్రదేశ్ | 2,27.68,196 |
| మహారాష్ట్ర | 2,87,94,212 |
| మణిపూర్ | 7,84,913 |
| మేఘాలయ | 5 28,680 |
| నాగభూమి | 4,68,158 |
| ఒరిస్సా | 1,26 28,579 |
| పంజాబ్ | 81,12,008 |
| రాజస్థాన్ | 1,52 18,400 |
| సిక్కిం | 1 28,037 |
| తమిళనాడు | 2,69,86,490 |
| త్రిపుర | 8,61,400 |
| ఉత్తర ప్రదేశ్ | 5,18,42.408 |
| పశ్చిమబెంగాల్ | 2,50.28.148 |

రద్దయిన లోకసభలో పార్టీల బలాబలాలు యిలా వుండేవి :

| | |
|---|---|
| కాంగ్రెస్ | 350 |
| పాతకాంగ్రెస్ | 16 |
| జనసంఘం | 22 |
| స్వతంత్ర | 8 |
| ఎస్. ఎస్. పి. | 3 |
| పి. యస్. పి. | 2 |
| సి. పి. ఐ. | 23 |
| సి. పి. ఎమ్. | 25 |
| డి. ఎమ్. కె. | 23 |
| ఆర్. ఎస్. పి. | 3 |
| ముస్లింలీగ్ | 4 |
| స్వతంత్రులు—యితరులు | 33 |

ఈ సారి ఎవరెవరి స్కోరెంతో చూద్దాం ... ★★★

దేరాము ఇద్దరమూ పార్కులో నుంచీ.

* * *

రెండు రోజులు అయింది.

మూడోరోజు సాయంత్రపూట చీకటి పడుతుండగా వచ్చాడు శేషగిరి. ముఖం అంతా అదోలా ఉంది. ఎందుకని శేషగిరి అలా ఉన్నాడో నాకు తెలియలేదు.

"ఏమిటి అలా ఉన్నావ్ ?" అడిగాను.

వెంటనే సమాధానం ఇవ్వలేదు శేషగిరి.

"ఆఫీసు నుండీ ఇంటికి వెళ్ళేసరికి సుజాత లేదు ఇంటిదగ్గర" అన్నాడు కుర్చీలో కూర్చుంటూ.

మాటలు నూతిలోనుండి వస్తున్నట్టుగా ఉన్నాయి. ఏ నాడూ ఊహించని సంఘటన ఎదురయితే మనిషి ఎలాంటి స్థితిలో ఉంటాడో ఇప్పుడు శేషగిరి అలానే ఉన్నాడు అనిపించింది.

"ఎక్కడకు వెళ్ళి ఉంటుంది ?"

ఈ సారి కూడా వెంటనే జవాబు ఇవ్వలేదు శేషగిరి, కాసేపుఆగి.

"పుట్టింటికి. ఇంట్లో టేబుల్ మీద ఓ లెటర్ పెట్టి వెళ్ళింది. ఇదిగో చదువు" అన్నాడు ఓ ఉత్తరం అందిస్తూ.

"ఎందుకులే నువ్వేచెప్పు విషయమేమిటో" అన్నాను.

కానీ శేషగిరి వినిపించుకోలేదు. చివరికి ఆ ఉత్తరం మడతలు విప్పదీశాను. ముత్యాల్లా గుండ్రంగా ఉన్నాయి అక్షరాలు.

"శ్రీవారికి –

## రియాక్షన్

ఆ రోజున మన పెళ్ళిలో అనసూయతో మీరు మాట్లాడిన తీరు చూసే అనుమానించాను. కానీ నిగ్రహించుకున్నాను. నా అనుమానం ఎలా తీర్చుకోవాలో తెలియలేదు. ఇంతలోనే నేను కాపురానికి రావటం జరిగింది. ఇక్కడికి వచ్చిన మొదటిరోజుననే నాకో ఆలోచన వచ్చినది. దాని ఫలితమే మీతో సరిగ్గా మసలకపోవటం. మీరు నా ప్రవర్తనకు కారణం అడుగుతారని తెలుసు. మీకు నమ్మకం కల్గించటం కోసం మొదటనే చెప్పక కొన్నిరోజులు ఆగిన తర్వాత నేచెప్పాను మీకు ఆ కథ! ఉలిక్కిపడకండి. నిజంగా అది కథే. నేను ఎవర్నీ ప్రేమించలేదు. నేనే గనుక ఎవరినయినా ప్రేమించి ఉండటం జరిగితే మీలా పరిస్థితులకు బానిసనయి మరొకరితో వివాహానికిసిద్ధపడిఉండేదాన్నికాదు.

నన్ను ప్రపన్నురాలిని చేసుకోవటం కోసం మీ అసలు 'వ్యవహారాన్నే' బయట పెట్టుకొని దొరికిపోయారు. అసలు మీరు అనసూయను వివాహం చేసుకోకపోవటానికి గల కారణం ఏమై ఉంటుందా అని ఆలోచించాను. మీరే గనుక ఆమెని వివాహం చేసుకుంటానని పట్టుపడితే ఆపేవాళ్ళు ఎవరూ లేరు అని నాకు తెలుసు. మరి ఎందుకని చేసుకోలేదు ? నాకు అర్థమయినదాన్నిబట్టి మీరు అనసూయను వదిలేసి నన్ను వివాహం చేసుకోవటంలో గల ఆంతర్యం ఏమిటంటే – అనసూయకన్నా నేను అందమయిన దానిని. రెండవది అనసూయదగ్గర అయితే మీరు కట్నం వసూలు చేయలేరు. కానీ నావల్ల అక్షరాలా ఎనిమిదివేల రూపాయల రొక్కము వసూలు చేసుకోగలిగారు. ఒక్కదెబ్బకు రెండు పిట్టలను కొట్టారు!

చివరగా మీకు చెప్పబోయేది ఒకటిఉంది. కేవలం అందంకోసం, కట్నండబ్బు కోసం మీరు చేసిన 'ప్రేమత్యాగాన్ని' నేను తీవ్రంగా గర్హిస్తున్నాను, పైన నేను తెలిపిన రెండు విషయాల కోసం 'ప్రేమ'ను కూడా త్యాగం చేయగలిగిన మీరు – రేపు నాకంటే అందమయినదీ, ఆస్తి ఉన్నదీ ఎదురవుతే 'నన్ను' మాత్రం త్యాగం చెయ్యరని నాకేమిటి నమ్మకం ?? దీనివిషయమై మీరు నాతో ఏమైనా మాట్లాడదలచుకుంటే మాపుట్టింటికి వచ్చి మాట్లాడగలరు.

అన్నట్టు మరోమాట! ఇన్నాళ్ళుగా నేను బాధపడుతున్నట్టు, నాలో నేను కుమిలి పోతున్నట్టు మిమ్మల్ని ఎలా నమ్మించగలిగానా ? అదేదే గనుక మీ సందేహంగా మిగిలితే – మాకాలేజి డ్రమెటిక్ అసోసియేషన్‌కి నేను 'ప్రెసిడెంట్'ననే విషయము సమాధానం అవుతుంది.

ఇట్లు
"సుజాత"

ఉత్తరం చదవటం పూర్తిచేసిన నాకు నోటమాట రాలేదు. శేషగిరి పైకాలితో చూపించిన రియాక్షన్‌కి విస్తుపోతూ శేషగిరి వైపు చూశాను.

జాలేసింది శేషగిరిని చూస్తుంటే ఆ సమయంలో.